విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 12 మార్చి 2025 8 పేజీలు

కూటమి ప్రభుత్వ కుట్రతో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

- వైసీపీ 'యువత పోరు'ను జయప్రదం చేయండి
- విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాలు విడుదల చేయాలి
- యువతకు ఉద్యోగ కల్పనలో కూటమి ప్రభుత్వం విఫలం
- నెలకు రూ.3 వేలు వంతున నిరుద్యోగ భృతి ఇవ్వాలి
- కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- వైసీపీ బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

– విశాలాంధ్ర, బాపట్ల టౌన్

వివరాలు 2లో.

ఊరించి ఉసూరుమనిపించి..

ఈసారికి 'బాలినేని'కి నిరాశే..

- ఎమ్మెల్సీ స్థానంపై కోటి ఆశలు
- జనసేనలో చేరినా బాలనేనికి ఎదురుగాలి
- తర్జన భర్జనలో రాజకీయ జీవితం
- హైదరాబాదుకే పరిమితం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మూడు దశాబ్దాల పాటు ప్రకాశం జిల్లాలో రాజకీయాలను శాసించిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ భవిష్యత్తు ఒడిదుడుకులుగా సాగుతుంది. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించిన బాలినేని అనంతరం వైసీపీ ప్రస్తుతం జనసేనలో ఉన్నారు. రాజకీయంగా బాలినేని ప్రస్తుతం గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో మొదట రెండు సంత్సరాలకు పైగా మంత్రిగా పనిచేసిన బాలినేని అనంతరం మంత్రి పదవిని కోల్పోవాల్సి వచ్చింది. అక్కడి నుంచి బాలినేని ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. తదనంతరం వెంటనే వైకాపాకు రాజీనామా చేసి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితోటి ఢీ అంటే ఢీ అన్నారు. తదనంతరం రాజకీయంలో ఏదో ఒక పార్టీలో ఉండాలి కాబట్టి జనసేనలో చేరారు. నేరుగా పవన్ కళ్యాణ్‌తో ఉన్న సంబంధాలతో బాలినేని జనసేనలో చేరారు. అయితే జిల్లాలో జనసేన నాయకులో ఏ మాత్రం సంప్రదించకుండా బాలినేని నేరుగా పవన్ కళ్యాణ్ సమక్షంలో చేరడం తదనంతరం జిల్లాలో జనసేన నాయకులతో ఎలాంటి సంప్రదింపులు లేకపోవడం హైదరాబాదు నుండే రాజకీయం చేయడం లాంటి పరిణామాలతో జిల్లాలో జనసేన పార్టీ నుంచి కూడా బాలినేనికి అనుకున్న స్థాయిలో మద్దతు లభించలేదు. అయినప్పటికీ బాలినేని ఇటీవల కాలంలో 20 మంది కార్పొరేటర్లను జనసేనలో చేర్పించారు. అంతవరకు బాగానే ఉంది. అయితే జనసేనలో చేరేటప్పుడు, చేరిన తరువాత బాలినేని ఆ పార్టీ నుంచి ఎంఎల్‌సి స్థానాన్ని ఆశించారు. ఎంఎల్‌సి స్థానం దక్కుతుందని బాలినేని అనుచరులు కూడా ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రాష్ట్రంలో ఖాళీ అయిన ఐదు ఎంఎల్‌సి

మిగతా 2 లో ...



విశాఖ ఉక్కును రక్షించుకుందాం..

- 14న సంఘీభావ సభ
- వామపక్షాలు, అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల పిలుపు

విశాలాంధ్ర- ఒంగోలు : ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వామపక్ష, కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. వామపక్షాలు అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో మంగళవారం నిర్వహించారు. సీపీఐ జిల్లా పార్టీ కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కుని రక్షించుకోవాలంటే గతంలో చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకొని ప్రజల్ని కదిలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు రక్షణకు పాటుపడకుండా కార్పొరేట్‌కి అప్పగించే పనిలో నిమగ్నమై ఉందన్నారు. 15 వేల కోట్లు ఏమాత్రం సరిపోని పరిస్థితిలో ఉంది. ఉద్యోగుల జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వామ పక్ష వాదులు కార్మిక సంఘాలు అభ్యుదయలు మొత్తం కదిలి విశాఖ ఉక్కుని రక్షించుకోవాలని చెప్పి కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కుని రక్షించుకోవడానికి 1400 రోజులు పైగా పోరాటం కొనసాగుతుంది పోరాట స్ఫూర్తి తోటి 14 తేదీన ఉదయం 10 గంటలకు ఒంగోలు సాగర్ సెంటర్లో సంఘీభావ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘీభావ

మిగతా 2 లో ...

కనిగిరి అభివృద్ధికి సహకరించాలి

7 లో..

యువత పోరు ధర్నాకు తరలిరండి

మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

2లో

వైద్యశాల ఏర్పాటు కల నెరవేరేనా..?

8లో

- ఉప్పుగుంటూరు వాసుల ఎదురు చూపులు
- చెవికెక్కించుకోని పాలకులు

భూముల పునఃపరిశీలన పటిష్టంగా చేపట్టాలి

విశాలాంధ్ర-ఒంగోలు : నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల పునఃపరిశీలన పటిష్టంగా చేపట్టాలని సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. అమరావతి నుంచి సి సి ఎల్ ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించిన భూములు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా పూర్తిస్థాయిలో పరిశీలన జరగాలన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాల్లో జరుగుచున్న రీ సర్వే ప్రక్రియ నిర్దేశించిన గడువులోపు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రెవిన్యూ సదస్సులో నమోదైన అర్జీలన్నింటిని సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలని చెప్పారు. ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న భూమి సమస్యలన్నీ పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యమంత్రి హామీల అమలుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చుపాలన్నారు. రీ సర్వేలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ చిన ఓబులేసు, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

యువత పోరు ధర్నాకు తరలిరండి

మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర - సింగరాయకొండ : ఒంగోలులో 12వ తేదీన తలపెట్టె యువత పోరు కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొండెపి నియోజకవర్గం ఇంచార్జ్ డా.ఆదిమూలపు సురేష్ సింగరాయకొండ మండల పరిధిలోని వైఎస్ఆర్పీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పిలునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టి ఇప్పటికే సుమారుగా 10 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ కూడా రాష్ట్రంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పరిస్థితి లేక ఉద్యోగాల కల్పన లేకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను అలానే ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు చెల్లించకుండా, వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ విద్యార్థులను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బకాయిలు చెల్లించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 12వ తేదీన యువత పోరు కార్యక్రమం చేపట్టాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో 12వ తేదీన భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం యువత పోరు పోస్టర్ విడుదల చేయడం జరిగిందని మాజీమంత్రి, వైస్సార్సీపీ రాష్ట్ర పి ఏ సి సభ్యులు కొండెపి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయంలో తెలియజేశారు. కనుక కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులను, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలని తెలిపారు. 12వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్ కు మెమోరాండం సమర్పించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి, బొట్లగుంట రామారావు, ఎంపీపీ శోభారాణి,చుక్క కిరణ్, అశోక్, నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ కుట్రతో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని వైసీపీ బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించే యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోనా పిలుపునిచ్చారు. పట్టణంలోని కోనా నివాసంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కోనా రఘుపతి మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వ్యవస్థను గాలికి వదిలేశారన్నారు.విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేసేందుకు తగిన స్థాయిలో రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని మరిచారన్నారు.ఉద్యోగం ఇవ్వలేక పోతే నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని ఇచ్చిన హామీని గాలికి వదిలేసారన్నారు. రాష్ట్రానికి గత ముఖ్యమంత్రి జగన్ 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, వాటిలో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తయి నడుస్తుండగా,నిర్మాణంలో ఉన్న మిగిలిన 12 మెడికల్ కాలేజీలు తమకు వద్దని కేంద్రానికి లేఖ రాసిన ఘనుడు చంద్రబాబు నాయుడు అని ఎద్దేవా చేశారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు.చంద్రబాబు నాయుడుకు ఎన్నికలకు ముందు,ఎన్నికల తర్వాత మాటలు మార్చటం వెన్నతో పెట్టిన విద్య అన్నారు.చంద్రబాబు నాయుడు మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాల యం నుంచి విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ప్రభుత్వ సర్కార్ పై నిరసన గళం తెలుపడానికి నేడు తలపెట్టిన యువత పోరు అనే కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు.ఈనెల 12న నిర్వహించే యువత పోరు కార్యక్రమంలో జిల్లాలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి యువత పోరు కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు జోగి రాజా, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆట్ల ప్రసాద్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎల్లావుల సోహిత్, కొక్కిలిగడ్డ చెంచయ్య, తన్నీరు అంకమ్మరావు,బాపట్ల మండల వైసీపీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు రైల్వే రక్షక దళం ఇన్స్పెక్టర్ ఈ. నాగభూషణ ఆదేశాల మేరకు గిద్దలూరు మండలంలోని కృష్ణం శెట్టి పల్లె మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలకు, పశువుల కాపరులకు మరియు రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ కే. పిచ్చిరెడ్డి మాట్లాడుతూ రైలు పట్టాల వెంబడి పశువులను మేతకు ఎవ్వరూ తోలుకొని వెళ్లవద్దని, మీరు పశువులను రైలు పట్టాల వెంబడి మేతకు తీసుకెళ్లినప్పుడు నోరులేని మూగ జీవాలు ప్రమాదానికి గురై చనిపోతుంటాయని దీనివల్ల మీకు నష్టం జరుగుతుంది మరియు రైలు కానీ గూడ్స్ కానీ వెళ్లేటప్పుడు మూగజీవాలు వాటి కిందపడి రైలుకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని దీనివల్ల భారీగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంటుందని దయచేసి ఎవ్వరూ పశువులను మేతకు రైలు పట్టాల వెంబడి కానీ రైలు వెళ్ళ ప్రాంతానికి దగ్గరగా గాని తీసుకొని వెళ్లకుండా దూరంగా పశువులను మేతకు తీసుకొని వెళ్లాలని కోరారు. ఒకవేళ ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తిస్తే వారిపైన చట్టపరమైన చర్యలను తీసుకుంటామని తెలిపారు. గిద్దలూరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ ఎస్. శేషయ్య పశువుల కాపరులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

ఊరించి...ఉసూరుమనిపించి

(మొదటిపేజీ తరువాయి)

స్థానాలకు గాను జనసేనకు 1, బీజేపీకి 1, తెలుగుదేశం పార్టీకి మూడు కూటమి నేతలు కేటాయించుకున్నారు. దీంతో జనసేకు కేటాయించిన ఆ ఒక్క ఎంఎల్సి సీటు పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు కేటాయించారు. దీంతో అప్పటి వరకు ఎంఎల్సి పదవి వచ్చిద్దని ఆశగా ఎదురు చూసిన బాలినేనికి నిరాశ ఎదురైంది. మళ్లీ 2027లో ఎంఎల్సి స్థానాలు 20కి పైగా ఖాళీ అవుతాయి. ఆ సందర్భంలో కూటమి ప్రభుత్వంలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేనకు ఎక్కువ ఎంఎల్సి స్థానాలు లభించే అవకాశం ఉంటుంది. ఆ సందర్భంలో బాలినేనికి ఎంఎల్సి వచ్చే అవకాశం ఉంది. అప్పటి వరకు బాలినేని నిరీక్షించాల్సిందే. అయితే జనసేనలో చేరిన బాలినేని జిల్లాలో ఆ పార్టీ కేడర్‌ను కలుపుకొని ఆ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే విధంగా ఇప్పటి వరకు అడుగులు వేయలేదు. కేవలం హైదరాబాదులో ఉంటూ ఒంగోలు నియోజకవర్గంలో కొంతమంది నేతలతో మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్ డేట్ తీసుకొని ఒకసారి ఒంగోలులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి కొంతమంది వైకాపాకు చెందిన జడ్పీటీసీలు, ఎంపీపీలు పలువురు సర్పంచులను జనసేనలో చేర్పించే ప్రయత్నం బాలినేని గట్టిగా చేస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ప్రస్తుతం ఎంఎల్సి సీటు వస్తుందని ఆశించిన బాలినేనికి నిరాశ ఎదురు కావడంతో మున్ముందు జనసేనలో ఏ విధంగా ముందుకెళ్తారనేది అందరిలో చర్చనీయాంశంగా మారింది.

పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలంలోని చిన్నదోర్నాల మరియు జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని ఈ పంట రబీ 2024 కింద నమోదు చేసుకొన్నా రైతుల జాబిత లను రైతు సేవా కేంద్రం నందు సోషల్ ఆడిట్ కొరకు ప్రచురణ చేయడం జరిగింది. కావున రైతులు ఏమైనా సందేహాలు ఉన్నట్లు ఉంటే గ్రీవెన్స్ పెట్టుకోవాలని తెలిపారు. అలాగే వ్యవసాయ యంత్రికరణ పథకం కింద సన్న, చిన్న కారు రైతులకు 50శాతం రాయితీపై ట్రాక్టర్ పరికరాలు, తైవాన్ పంపులు సరఫరా చేయడం జరుగుతుంది అని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చైతన్య కుమార్, రాజేంద్ర ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును రక్షించుకుందాం..

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఒకపక్క కేంద్ర ప్రభుత్వం ముడి సరుకు ఇవ్వకుండా ఉద్యోగాలు వేతనాలు ఇవ్వకుండా అక్కడ అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది. కావాలనే కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు నుంచి ఉద్యోగులు అంతా బయటికి వెళ్లిపోతే ఆటోమేటిగ్గా మూసివేత తప్పదనే అభిప్రాయంతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా మాట్లాడలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో విశాఖ ఉక్కును రక్షించుకోవాలంటే పోరాటాలు తప్ప మరొక మార్గం లేదు. అందుకనే విశాఖ ఉద్యమంలో వామపక్షవాదులు ట్రేడ్ యూనియన్లు అభ్యుదయవాదులు మొత్తం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తున్న సంగతి మనందరికీ తెలుసు అందుకని రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని జీవి కొండారెడ్డి పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు నగర ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసులు, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్ ,జిల్లా కార్యదర్శి ఎం ఎస్ సాయి, సిపిఐఎంఎల్ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే అంగన్‌వాడీలకు మేలు

విశాలాంధ్ర -ఒంగోలు : తెలుగుదేశం పార్టీ పాలనలోనే డ్వాక్రా మహిళలకు మేలు జరిగిందని తెలుగు నాడు అంగన్వాడీ డ్వాక్రా నాయకులు పేర్కొన్నారు. ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి హయాంలోనే అంగన్వాడీలకు చేయూత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో మనోవికాస కేంద్రాలుగా పనిచేసిన అంగన్వాడి కేంద్రాలు జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనలో సమస్యల వలయంలో చిక్కుకొని విలవిలలాడాయి. అంగన్వాడీలపై కర్కశత్వం జగన్ రెడ్డి చూపారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అంగన్వాడీలను ఇబ్బంది పెట్టిన జగన్ రెడ్డి వారికి జీతాలు పెంచకుండా నెలవారి జీతాలు సకాలంలో ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయించి తానే నిజమైన పెత్తందారు లా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం కంటే తక్కువ బడ్జెట్ ఉన్నప్పటికీ 2014 19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం అంగన్వాడీలకు జీతాలు పెంచి సంక్షేమం అందించిందన్నారు. విభజన ఆంధ్రప్రదేశ్ని విభజన కష్టాలు వెంటాడుతున్నప్పటికీ అంగన్వాడీలకు అప్పటి టిడిపి ప్రభుత్వం వేతనాల పెంపు లో ఏ మాత్రం వెనకడుగు వేయలేదన్నారు.జగన్ రెడ్డి పాదయాత్రలో ఒక ఛాన్స్ ఇవ్వండి తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తానని నమ్మ బలికి తీరా అధికారంలోకి రాగానే కేవలం వెయ్యి రూపాయలు పెంచి చేతులు దులుపు కున్నాడన్నారు. హయాంలో తెలంగాణలో అంగన్వాడీల జీతం 13,500 కాగా ఏపీలో 11500 పరువు రాష్ట్రం తో సమానంగా జీతం పెంచకపోగా ఆదాయ పరిమితి అస్త్రంతో అంగన్వాడీల సంక్షేమములో కోత పెట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు గడ్డం అనంతలక్ష్మి, తెలుగు నాడు అంగన్వాడీ డ్వాక్రా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు ఉప్పలపాటి నాగేంద్రమ్మ, రాష్ట్ర అంగన్వాడి కార్యనిర్వాహ కార్యదర్శి పెద్ది శెట్టి వరలక్ష్మి, అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మెహరీన్ సా బేగం పాల్గొన్నారు.

పది పరీక్షలకు 401 మంది

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలకు విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 17వ సిద్ధమవుతున్నారు. మర్రివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలురు 4, బాలికలు 10 మంది, పిడికిటివానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో బాలురు 29, బాలికలు 45 మంది, కేజీబివి పాఠశాలల్లో బాలికలు 38 మంది, మురికిమళ్ల ఆశ్రమ పాఠశాలలో బాలికలు 31 మంది, గారపెంట ఆశ్రమ పాఠశాలలో బాలురు 6, బాలికలు 8 మంది, పుల్లలచెరువు జిల్లా పరిషత్

పాఠశాలలో బాలురు 75, బాలికలు 35 మంది, ముటుకుల సిద్ధార్థ ప్రైవేట్ స్కూళ్లలో బాలురు 68, బాలికలు 50 మంది, 2024-25 సంవత్సరానికి గాను పిరికిటివానిపల్లె పాఠశాలలో ఇద్దరూ విద్యార్థులు ఉత్తీర్ణత లేని కారణంగా ఈ సంవత్సరం పరీక్షకు సిద్ధమైనట్లు మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి శామ్యూల్ జాన్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష కాలమని పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం 8 గంటల 45 నిమిషాలకే పరీక్షా కేంద్రాలకు చేరాలని చెప్పారు.

పప్పుధాన్యాల నిలవలో జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలంలో రెడ్డిచెర్ల, సూరవారిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పప్పుధాన్యాల నిలవలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. మనదేశంలో పండించిన ఆహార ధాన్యాలలో సుమారు 10శాతం నిల్వలో సరైన జాగ్రత్తలు లేకపోవడం వలన నష్టపోతున్నాయి. రైతులు నిలువ చేసిన ధాన్యాన్ని ముఖ్యంగా క్రిమి కీటకాలు ఆశించి నష్టపరుస్తున్నాయి. ఒక పాళు వేపగింజల పొడిని 100 పాళ్ళ ధాన్యాన్ని కలపాలి. వేపగింజలు కాకుండా మిరియాలు, పుదీనా ఆకు, కొత్తిమీర ఆకులు పొడి, యూకలిప్టస్ ఆకులు పొడిని వాడొచ్చు అని రైతులకి సూచించారు. అనంతరం ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన, వ్యవసాయ సహాయకులు హసీన, సిద్దయ్య పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం కార్యకర్తలకు భరోసా

టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ జమీర్ బాబు

విశాలాంధ్ర-పామూరు : టిడిపి సభ్యత్వం కార్యకర్తల కుటుంబాలకు భరోసా అని ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు అన్నారు. మంగళవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 270 బూత్ పరిధిలో ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులను పంపిణీ చేశారు. అమీర్ బాబు మాట్లాడుతూ సభ్యత్వం కలిగిన తెలుగుదేశం కుటుంబ సభ్యులకు ప్రమాద బీమాతో పాటు విద్య, వైద్యం, ఆర్థికంగా కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ సబ్ ఇంచార్జ్ దర్శి రమేష్, పట్టణ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె రసూల్ కావేరి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యంతోనే కుటుంబం గడుస్తోంది..

సాయం చేయండి : బాధితుడి వేడుకోలు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని కంకరవానిపల్లి గ్రామానికి చెందిన మట్టిమల్ల సుజాత నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైంది. దాదాపు 8 సంవత్సరాల నుంచి ఈ వ్యాధితో బాధ పడుతున్నట్లు సుజాత భర్త కాశయ్య వెల్లడించాడు. కొన్ని సంవత్సరాలు హైదరాబాదులో కూలి నాలి చేసుకుంటూ తన భార్యకు 5 లక్షల వరకు ఖర్చుపెట్టి ఆసుపత్రులలో వైద్యం చేయించానని తెలిపాడు. తను కూడా బేల్దారి పనికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు క్రిందపడి తన ఎడమ కాలు కూడా విరిగి అవిటి వాడిగా మారినట్లు కాశయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఇస్తున్న ప్రతినెల 20 కేజీల రేషన్ బియ్యం తోనే తన కుటుంబం గడుస్తుందని తనకు జీవన్, జగన్ అనే ఇద్దరు కుమారులు ఉన్నట్లుగా తెలిపాడు. ఇద్దరు స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నట్లు వెల్లడించాడు. ప్రస్తుతం తన భార్యకు ఆసుపత్రిలో చూపించి వైద్యం చేయించలేని పరిస్థితిలో ఉన్నానని అన్నంలో నీళ్లు కలుపుకొని కడుపు నింపుకోవాల్సిన పరిస్థితి నెలకొందని కాశయ్య కన్నీరు మున్నీరయ్యాడు. ఎవరన్న దాతలు తన కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు రెండు సంవత్సరాల నుంచి పూర్తిగా మంచానికే పరిమితమైన తన భార్య సుజాతకు పెన్షన్ వచ్చేలా అధికారులు చూడాలని దాంతో తన భార్యకు వైద్యం చేయించుకుంటానని వేడుకుంటున్నాడు. ఎవరైనా దాతలు సహాయం చేయాలనుకుంటే ఫోన్ పే 9951709921 నేరుగా బాధితులను కలిసి సహాయం చేయాలనుకుంటే 8121117032 నంబర్ ను సంప్రదించి సహాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చిరుధాన్యాల సాగుతో బహుళ ప్రయోజనం

విశాలాంధ్ర - తాళ్లూరు: చిరుధాన్యాల సాగుతో బహుళ ప్రయోజనం ఉందని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని శివరామపురం, మాధవరం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వరిగ తక్కువ పెట్టుబడితో తక్కువ కాలంలో నికర ఆదాయం పొందవచ్చని అన్నారు. లోకల్ వెరైటీలు మన నెలలకు అనువైనవని తెలిపారు. కార్యక్రమంలో విఏఏ ఎం రాజశేఖర్, సుధీర్ రైతులు పాల్గొన్నారు.

మార్చి చివరి వరకు సాగర్ నీరు

విశాలాంధ్ర - ఒంగోలు టౌన్ : నాగార్జున సాగర్ ఆయుకట్టులో పంటలకు మార్చి చివరి వారం వరకు మాత్రమే సాగు నీరు వస్తుందని ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి తెలిపారు. కృష్ణానది నిర్వహణ బోర్డు సమావేశంలో నాగార్జున సాగర్ కుడి కాలువకు అంగీకరించబడిన నీటి కేటాయింపు మార్చి చివరి వరకు మాత్రమే సరిపోతాయని చెప్పారు. నీటిని ఏ మాత్రం వృథా చేయకుండా పంటలకు, తాగు నీటి చెరువులను నింపు కోవటానికి ఉపయోగించాలని కోరారు. మే నెలలో తాగు నీటి చెరువులను నింపుటకు నీరు విడుదల చేయు వరకు ఈ నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవలసి ఉన్నందున తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

కుట్టుమిషన్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - తాళ్లూరు: ప్రకాశం జిల్లా వెనక బడిన తరగతులు సేవా సహకారం సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు, అందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ దార హనుమంతరావు తెలిపారు. బీసీ, ఈ డబ్ల్యు ఎస్ కులములకు సంబంధించిన మహిళలకు శిక్షణకు దరఖాస్తు చెయ్యాలని చెప్పారు. 90 రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత కుట్టు మిషన్ అందజేస్తారని చెప్పారు. మహిళలు 18 నుండది 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామపంచాయతీలలో ఇంటి పన్నులు వేగవంతంగా వసూలు చేయాలని ఎంపీడీవో ఆర్ జనార్ధన్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఇంటి పన్నులపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న పిఫోర్ సర్వేను వేగవంతం చేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ టు హెూం వర్క్ సర్వే పూర్తి చేయాలన్నారు. ఎం ఎస్ ఎం ఈ ఎంటర్ప్రైజెస్ సర్వేను పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి 100శాతం బయోమెట్రిక్ వేయాలన్నారు. అన్ని రకాల సర్వేలన్నీ 100శాతం పూర్తి అయ్యేలా సిబ్బంది కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని గంగవరం మడుగుల గ్రామంలో మంగళవారం పొలంపురుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యవసాయ అధికారి నిర్మలాదేవి మాట్లాడుతూ ఈ పంట ముగిసింది అని దానికి సంబంధించి ఈ క్రాప్ చేపించుకోవాలన్నారు. గ్రామంలో సచివాలయంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గ్రామ వ్యవసాయ ఉద్వానా సహాయకులు వద్ద ఆధార్ పట్టాదార్ తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. వ్యవసాయ నాయకులు ఆరుకొండ నాయక్ కృష్ణ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో 2025 సంవత్సరంలో రబీలు సాగుచేసిన పంటల ఈక్రాప్‌లో నమోదు చేసుకున్న రైతులందరూ ఈ కేవైసీ, రైతు విశిష్ట సంఖ్య నమోదును తప్పక చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే.ప్రసన్న రంగ లక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని రేగుమానుపల్లి వెలిగండ్ల గ్రామాల్లో గల రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి రైతులతో మాట్లాడారు. ఆయా గ్రామాల్లో ఈ పంట నమోదు జాబితాలను సోషల్ ఆడిట్ చేశారు. ఈ క్రాప్ నమోదులో తప్పులు దొర్లితే రైతులు రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి వాటిని సవరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

శ్రీసాధనలో హెటిరో సంస్థ నియామకాలు

విశాలాంధ్ర-మార్కాపురం : సుప్రసిద్ధ ఫార్మ స్యూటికల్ సంస్థ హెటిరో మార్కాపురంలోని శ్రీసాధన డిగ్రీ కళాశాల వేదికగా బుధవారం నియామకాలు నిర్వహించనున్నదని ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. కళాశాల ప్రాంగణ నియామకాల విభాగం ఆధ్వర్యంలో వ్రాత, మౌఖిక పరీక్షల ఆధారంగా జరుగనున్న ఈ నియామక ప్రక్రియలో కెమిస్ట్రీ ప్రధానాంశంగా డిగ్రీ చదివిన విద్యార్థులతో పాటు, బి.యస్.సి, యమ్.యస్.సి కెమిస్ట్రీ చేసిన వారు, బి.యస్.సి కంప్యూటర్ సైన్సు, బి.కామ్, బి.ఎ, ఐ.టి.ఐలో ఫిట్టర్ ఎలక్ట్రిషన్ చేసిన వారు పాల్గొనవచ్చని ఎంపికైన ఉద్యోగాన్ని బట్టి కంపెనీ చట్టం ప్రకారంగా వేతనాలు ఇతరసౌకర్యాలు కల్పించబడతాయని హెటిరో రిక్రూట్మెంట్ అధికారి కె. సమీర్ తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలనుండి ఉద్యోగాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఆసక్తి కలవారు పూర్తి బయోడేటాతోపాటు ఒక జత ఉత్తీర్ణతా పత్రాలు నవళ్ళను, ఆధార్ కార్డ్ నకలు, స్మార్ట్ ఫోన్‌ను తీసుకుని నేరుగా కళాశాలకు హాజరు కావాలని ప్రాంగణనియామకాల విభాగం సమన్వయకర్త కె.పవన్ కుమార్ తెలిపారు. వివరాలకి 9246 188076, 9052211606, 9440748307లను సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ డాక్టర్ కె మధుసూదన్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డుల తనిఖీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలో మంగళవారం గిరిజన చెంచు గ్రామము చెన్నపాలెంను సబ్ కలెక్టర్ త్రివినాగ్ సందర్శించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలతో సంభాషించారు. తృణధాన్యాలు,ఆకుకూరలతో ఆహారం తీసుకోవాలని, రక్తహీనతను అధిగమించాలని తెలియజేశారు. అదే విధముగా 0-6 సం పిల్లలందరూ ఆధార్ నమోదు చేయించాలని తెలియ చేశారు. లబ్ధిదారులు వారికి సకాలంలోనే పౌష్టికాహారం అందుతుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రీస్కూల్ పిల్లలకి పలకలు, పెన్సిల్ చెప్పులు, పంపిణీ చేశారు. ప్రీస్కూల్ పిల్లలతో సంభాషించి వారి చక్కగా ఆంగ్లంలో సమాధానం ఇచ్చారని అభినందించారు. మారుమూల ప్రాంతమైన పట్టణాలకు దీటుగా ప్రీస్కూల్ విద్య జరుగుతుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శి కోటేశ్వరరావు, పంచాయితీ సర్పంచి తాటి ఈ దయ్య అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పీ-4 సర్వే సమగ్రంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పేదలకు ఎంతో ఉపయోగకరమైన పీ 4 సర్వేను సమగ్రంగా నిర్వహించాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం మండలంలోని బలిజపాలెం గ్రామంలో సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అత్యంత పేదలను గుర్తించి వారికి ఆర్థిక ప్రయోజనాలు కలిగించేందుకు పీ 4 సర్వే అన్నారు. జాప్యం చేయకుండా సకాలంలో సర్వే పూర్తి చేయాలన్నారు.

చెరుకుపల్లిలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని చెరుకుపల్లి, గంటాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ మాట్లాడుతూ సామాజిక తనిఖీ కొరకు రైతు సేవా కేంద్రంలో గ్రామ సభలు నిర్వహించి జాబితాను ఉంచడం జరిగిందని, పంట నమోదు చేయించుకున్న రైతులు జాబితాను చూసుకుని ఏమైనా పొరపాట్లు ఉన్నట్లు అయితే 22 లోపు గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద సరిచేయించుకో వలసినదిగా తెలియజేశారు. కందులు మద్దతు ధర రూ.7550/- రూపాయలు, శనగ మద్దతు ధర 5650/- రూపాయలతో కోనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని, కావున కంది పైరు వేసిన రైతులు రైతు సేవా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోలన్నారు. ఉద్యానవన అధికారి శ్వేత, గ్రామ ఉద్యాన సహాయకులు వై.వెంకట లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

పోలేరమ్మ పొంగళ్లలో 'దద్దాల'

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని నర్రమారెళ్ల గ్రామంలో పోలేరమ్మ పొంగళ్ళును మంగళవారం నిర్వహించారు. కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మండల నాయకులతో కలిసి పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, గుంటుపల్లి సుబ్బారాయుడు, గుంటుపల్లి చిన్నక్క, గుంటుపల్లి నాగేశ్వరావు, గుంటుపల్లి బసవయ్య, గుంటుపల్లి చిన్న, గుంటుపల్లి నరేంద్ర, మిరియం పరమేశ్వరరావు,పావులూరి నారాయణ, దగ్గుల వెంకటేశ్వర్‌రెడ్డి, గుంటగాని నాగేశ్వరావు, పి. చిన్న, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, నియోజకవర్గం సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మద్రి రాజు,ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాసులు, లెక్కల వెంకటేశ్వర రెడ్డి, తవ్వ సాగర్ రెడ్డి,గుడిమెట్ల వేణు, ఎలిక అచ్చయ్య, మన్నం మాధవరావు, ఎంఎయిటీ నాయబ్ రసూల్, పేరం కొండారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఎలియేజర్,చెన్నుపల్లి శ్రీనివాసులు,ఇద్రి వెంకటేష్, గొల్లపల్లి సర్పంచ్ నారాయణ రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, ఈర్ల శ్రీను, మోటు, కంటూ కేశవ పాల్గొన్నారు.

'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పామూరు : బుధవారం తలపెట్టిన యువత పోరును విజయవంతం చేయాలని మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక వైసీపీ మండల కార్యాలయంలో యువత పోరు వాల్ పోస్టర్‌ను మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిపెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు పీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యాదీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు, నిరుద్యోగ యువతకు రూ. 3,000 భృతి చెల్లించాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఉపసంహరించు కోవాలని మొదలగు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తలపెట్టిన యువత పోరు నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదన్నారు. విద్యార్థులు, ఒంగోలులో జరుగు నిరసన కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి,కో-ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్,ఇద్రి కృష్ణారెడ్డి, ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాసులు, ఎంఎయిటీ నాయబ్ రసూల్, బారా షరీఫ్, ఎలిక అచ్చయ్య, తుపాకుల ఆంజనేయులు, సుత్తినేని రమణయ్య, షేక్ రసూల్ ఖాన్, భవాని వెంకటేశ్వర్లు, సూరేపోగు మాల్యాద్రి, యేండ్లూరి సాల్మన్, ఆంద్ర తిరుపాలు, మన్నం మాధవ, దబ్బుకోట్టు వెంకటేష్,ఇద్రి వెంకటేష్, పాలేటి ప్రేమ్ కుమార్, బిజ్యోతిరావు, గద్దం వెంకట నారాయణ రెడ్డి,చల్లా నారాయణ, ముల్లంగి రవీంద్ర రెడ్డి, బాధభగ్ని రాజు, పేరం కొండారెడ్డి, చెన్నుబోయిన శ్రీను,వెగ్గలం బాల బ్రహ్మచారి పాల్గొన్నారు.

14న జనసేన ఆవిర్భావ సభ

విశాలాధ్ర-రాచర్ల : మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబు ఆదేశాల మేరకు రాచర్ల మండలం కేంద్రంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. మండల నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంను నా భూతో నా భవిష్యత్తు అన్నట్లుగా నిర్వహిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కష్టపడుతూ జనసేన పార్టీని యువకులతో తీర్చిదిద్దుతున్నారు అని రాచర్ల మండలం నుండి ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పుల్లారావు, అలిశెట్టి, తిరుమల శెట్టి వెంకట్రావు, షేక్ ఖాదర్ వలీ, వేశపోవు చిన్న, కోటేశ్వరరావు కోటేశ్వరరావు, జయ రామాచారి, షేక్ సలీం, రవితేజ, రాంబాబు, శివ, రంజిత్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ సీనియర్ నేత మాలకొండా రెడ్డి మృతి

విశాలాంధ్ర-పీసీపల్లి : లక్ష్మక్కపల్లి గ్రామ వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు బద్దెల మాలకొండా రెడ్డి (డీలర్) (85) మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మాలకొండా రెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల వారం రోజుల క్రితం వైద్యం కోసం బెంగుళూరు (ఎస్టీ జాన్) హాస్పిటల్‌లో చేర్పించారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం 4:45 నిమిషాలకు ఆయన తుదిశ్వాస విడిచారు. అంత్యక్రియలు నిమిత్తం ఆయన మృతదేహాన్ని సొంత గ్రామమైన లక్ష్మక్కపల్లి గ్రామానికి తీసుకొస్తున్నారు. సీనియర్ నాయకులు మృతి చెందడంతో పార్టీకి తీరనిలోటని పలువురు వైసిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేడు కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మాలకొండా రెడ్డి మృతదేహానికి నివాళు లర్పిస్తారని వైసీపీ శ్రేణులు తెలియజేశారు.

రేపల్లె డివిజన్ కేంద్రంగా కేంద్రీయ విద్యాలయం అవసరం

– ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలి

విశాలాంధ్ర-రేపల్లె : రేపల్లె డివిజన్ కేంద్రంగా కేంద్రీయ విద్యాలయం అవసరం రేపల్లెకు ఎంతైనా ఉంది. విద్యా రంగంలో తీర ప్రాంతం వెనకబడిన స్థాయిలోనే ఇంకా ఉన్నది. ఒక్క ఇంజినీరింగ్ కాలేజీ కూడా లేకపోవడం, ఫార్మా పారా మెడికల్ ఉన్నత విద్యస్థాయి కోర్సులు అందుబాటులో లేవు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నప్పటికిని ప్రైవేట్ రంగంలో కళాశాలలు తప్ప, అత్యున్నత ప్రమాణాలతో కూడిన ప్రభుత్వ రంగంలో ఉన్నత కళాశాలలే లేకపోవడం శోచనీయం.రేపల్లె పట్టణం రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పడినప్పటి నుండి వివిధ డివిజనల్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు పూర్తవుతున్నాయి. సమీప గుల్లల మోదలో భారత రక్షణ రంగానికి చెందిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు క్షిపణి ప్రయోగ కేంద్రం ప్రతిపాదన, కేంద్ర ప్రభుత్వ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్, సమీప తీర ప్రాంత మెరైన్ గస్తీ దళం, రైల్వే, బ్యాంకులు, వివిధ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలు రేపల్లె డివిజన్ కేంద్రంగా ఏర్పడుతున్నాయి. కేంద్రీయ విద్యాలయాల (సెంట్రల్ స్కూల్స్) పథకం నవంబర్ 1962లో ప్రభుత్వంచే ఆమోదించబడింది. రెండవ సెంట్రల్ పే కమీషన్ సిఫార్సుల పై బదిలీ చేయదగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల విద్యార్థుల నిరంతర విద్యను అందించడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని అభివృద్ధి చేయాలని సిఫార్సు చేసింది. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అనబడే ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థ ఈ విద్యాలయాలను నడుపుతుంది. పట్టణం అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల విద్యార్థుల అవసరత తీర్చే నిమిత్తం రేపల్లె పరిసర ప్రాంతాలలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు అవసరం ఎంతైనా ఉన్నది.స్థానిక విద్యార్థుల కోటా కూడా ఉంటుంది.అప్పటి రెవెన్యూ డివిజన్ తెనాలి ప్రాంత అవసరాల దృష్ట్యా చినరావూరులో, మచిలీపట్నంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశారు. ఇప్పటికే రొంపిచర్ల మాచర్లలకు సైతం కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేశారు.రేపల్లె డివిజన్ స్థాయి ప్రజలు, కేంద్ర సంస్థల ఉద్యోగుల అవసరాల దృష్ట్యా కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందని, సంబంధిత అధికారులు, నియోజక వర్గ శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూశాఖమంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు టి.కృష్ణప్రసాద్‌లు కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించి కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేయాలని నియోజకవర్గ ప్రజలు, విద్యావంతులు, మేధావులు కోరుతున్నారు.

నేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-పర్చూరు: నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఉద యం 10 గంటలకు ధర్నా జరుగుతుందని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహనరావు ప్రకటనలో తెలిపారు. స్వామినాధన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తున్నామని, రైతులు అధికంగా పాల్గొనాలని ఆయన కోరారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన బత్తుల

విశాలాంధ్ర-పర్చూరు: ఎస్టీ బాలుర గురుకుల పాఠశా లను మంగళ వారం రాష్ట్ర చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి సంద ర్శించారు. విద్యార్థులను ఉపాధ్యా యుడు దండిస్తున్నారని ఫిర్యాదు మేరకు పాఠశాలను సందర్శి ంచానని ఆమె తెలిపారు. వంటశాలను, తరగతి గదులను, స్టోర్‌రూమ్‌ను తనిఖీచేసి అశుభ్రతపై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నిం చారు. పాఠశాల నిర్వహణపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో విచారణ చేయాలని సూచించారు. పాఠశాలకు సమీపంలో ఉన్న మద్యం దుకాణాల పై అధికారులకు సమాచారం ఇచ్చారు. పాఠశాల నిర్వహణకు భవనం అనుకూలంగా లేదని, పాఠశాలను మార్పుచేయాలని ఆమె తెలిపారు. వీరివెంట సిడిపిఓ సుభద్ర, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఏఎస్పై సురేష్‌రెడ్డి, వీఆర్ఓ గోవిందరెడ్డి, వైద్యాధికారి, సిబ్బంది ఉన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర – చెరుకుపల్లి : మండల సర్వసభ్య సమావేశం అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీ మెంబర్లు,సర్పంచులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

ప్లాస్టిక్ విక్రయాలు నిషేధం

విశాలాంధ్ర – అద్దంకి : అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల విక్ర యాలను నిషేధించినట్లు మున్సి పల్ కమిషనర్ డి. రవీంద్ర తెలిపారు. మంగళ వారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని ప్లాస్టిక్ వస్తువుల విక్రయదారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని విక్రయాలను నిషేధించినట్లు తెలిపారు.ఈనెల 16 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను ఎవరైనా అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర – బాపట్ల : ఆహార పదార్థాలలో కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ట్రెయినర్ కలకంద ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఫుడ్ సేఫ్టీపై మంగళవారం స్థానిక ఆహార భద్రత శిక్షణా కార్యాలయంలో హోటల్ వ్యాపారులకు ఆహార భద్రతపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. లేనిపక్షంలో అపరాధ రుసుము విధించటం జరుగుతుందన్నారు.జిల్లా గెజిటెడ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ దేవరాజు మాట్లాడుతూ కల్తీ ఆహారం ద్వారా ఏ వ్యక్తికైనా ప్రాణహాని జరిగితే రూ.10 లక్షల జరిమానా విధించటం జరుగుతుందని చెప్పారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణీత్ మాట్లాడుతూ ఆహార పదార్థాల అమ్మకాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జాతీయ కన్స్యూమర్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ చదలవాడ హరిబాబు పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరూ ఆహార భద్రతపై శిక్షణ తీసుకుని వ్యాపారం చేయవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఫాస్టాక్ మేనేజర్ నవీన్, స్థానిక ఫోస్టాక్ ఫీల్డ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్స్ గోపి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – అద్దంకి : పట్టణం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి వైసిపి నాయ కులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగబోయే యువత పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్స్‌ను హనిమిరెడ్డి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. వైసిపి మండల పార్టీ కన్వీనర్లు,వార్డు ఇన్చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాంగ భవన్‌కు రెండు లక్షలు విరాళం

విశాలాంధ్ర – వేటపాలెం : మండలంలోని దేవాంగ పురిలో నిర్మిస్తున్న దేవాంగ భవన్ కు బట్ట మోహన్‌రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ వారు రెండు లక్షల రూపాయలు విరాళాన్ని మంగళవారం అందజేశారు.దేవాంగపురిలోని శివాలయంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ అధినేతలు బట్ట మోహన్ రావు పుష్పవల్లీలు జ్యోతిర్మయి దేవాంగ సమితి వారికి రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బట్ట మోహన్‌రావు మాట్లాడుతూ గత ఐదు సంవత్స రాలుగా మంగళ శనివారం పేదలకు అన్నదానం చేస్తున్నట్లు వివరించారు. పేద విద్యార్థులకు చదువుకునేందుకు చేయూత నందిస్తున్నట్లు తెలిపారు.60 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమితి నాయకులు ప్రొఫెసర్ రవిబాబు, శేఖర్, బీరక పరమేష్, సజ్జ శ్రీనివాసరావు, నాసిక కోటేశ్వరరావు, గుత్తి పరంజ్యోతి, పుట్టమరాజు సీతారామయ్య, రోహిణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

22లోగా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలి

విశాలాంధ్ర – రేపల్లె : 2024-25 సంవత్సరం బీసీ వార్షిక ప్రణాళికలో భాగంగా బీసీ, కాపు, ఈడబ్ల్యూఎస్ కులాలకు చెందిన కమ్మ,రెడ్డి,క్షత్రియ, ఆర్యవైశ్య,బ్రాహ్మణ కులములలో పేదవారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీము లకు సంబంధించిన స్టాల్, మినీ డైరీ, గొర్రెల పెంపకం, ఆటోరిక్షాలు, చిన్నచిన్న పరిశ్రమలు వంటి పథకాలకు జనరిక్ మందులు షాపుల ఏర్పాటుకు కొంత ప్రభుత్వ సబ్సిడీ బ్యాంకు లోన్‌తో ఏర్పాటు చేసుకొనుటకు 21 నుండి 60 సంవత్సరములు మధ్య అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 22వ తేదీలోగా సంబంధిత సచివాలయం లేదా మీసేవ సెంటర్లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా మునిసిపల్ కమిషనర్ కే.సాంబశివరావు కోరారు.

పొన్నపల్లి, నడింపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర – చెరుకుపల్లి : అపరాల కొనుగోలు కేంద్రాలను మండలంలో ప్రారంభించడం జరిగిందని మండల వ్యవ సాయ అధికారి ఏ.మహేష్ బాబు అన్నారు.మంగళవారం మం డల పరిధిలోని పొన్నపల్లి,నడింపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాలలో పేర్లు నమోదు చేయించుకున్న రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవచ్చు అని తెలిపారు. ప్రభుత్వం మినుము క్వింటాకు రూ.7400 పెసర క్వింటాకు రూ.8682లుగా నిర్ణయించడం జరిగిందన్నారు.అనంతరం వేరుశనగ పంటను రైతులతో కలిసి పరిశీలించారు.

కూటమి పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

– మండల పార్టీ అధ్యక్షుడు దుండి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర – చెరుకుపల్లి : కూటమి ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం దిశగా పయనిస్తుందని వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు దుండి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక నాయకులతో పార్టీ క్యాంపు కార్యాలయంలో యువత పోరు పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల కాలం అయినప్పటికీ విద్యార్థుల మంచి గురించి ఆలోచన చేసే నాయకుడే లేకపోవడం దురదృష్టకరమన్నారు. స్వయానా ముఖ్యమంత్రి కుమారుడే ఆ శాఖకు మంత్రిగా ఉన్నప్పటికీ విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతుందన్నారు. ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవ డంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తున్నాయన్నారు.విద్యా దీవెన, వసతి దీవెన లాంటి పథకాలను ప్రభుత్వం తుంగలోకి తొక్కి వారి జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. బుధవారం యువత పోరు కార్యక్ర మంలో పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాల న్నారు. నాయకులు సుబ్బారావు, గాలిమోటు రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, సునీల్, ప్రసాద్, పులిగడ్డ శ్రీనివాసరావు, కాశీ ప్రభాకర్, గుండాల కాంతారావు, ఉసరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

- మండల పార్టీ అధ్యక్షుడు దూళ్ళ సురేష్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఈనెల 14వ తేదీన పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద జరుగుతుంది అని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దూళ్ల సురేష్ అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారం చేపట్టినాక జరిగే మొట్ట మొదటి ఆవిర్భావ సభ కనుక పార్టీ శ్రేణులంతా ఈ సభకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. కావున జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ సభకు హాజరు కావాలన్నారు.

పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

- మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పురపాలక సంఘంలో ఆస్థి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, నీటి కుళాయి చార్జీల వసూళ్ల పురోగతిపై 10వ సచివాలయం, 23వ వార్డులో మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్ వారితో కలిసి పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పన్నుల వసూళ్ల విషయంలో అలసత్వం వద్దన్నారు. పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని ఆదేశించారు. మొండి బకాయిలను గుర్తించి వాటి వసూళ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ సమీక్షలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ ఉన్నారు.

10వ వార్డును సందర్శించిన ఆర్డిఓ గ్లోరియా

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పి4 సర్వేను పురపాలక సంఘం పరిధిలోని 10వ వార్డులో మంగళవారం బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి.గ్లోరియా,కమిషనర్ జి.రఘునాథరెడ్డితో కలిసి పరిశీలించారు. ప్రజలు సిబ్బంది అడిగే సమాచారాన్ని తెలియజేసి సర్వేకు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు.

పొదుపు అప్పులు సకాలంలో చెల్లించాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం మండలం మహిళా మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశం ధనలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి బాపట్ల ఏరియా కోఆర్డినేటర్ డిపిఎం ఉసురుపాటి సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ పొదుపులు అప్పులు సకాలములో చెల్లించా లని తెలిపారు.ప్రభుత్వం మహిళా పక్షపాతముతో జీవనోపాదుల మెరుగుకు ప్రాదాన్యత కల్పిస్తున్నారని బ్యాంకు అను సందానము, స్త్రీ నిధి,ఉన్నతితో పాటు కేంద్ర ప్రభుత్వము ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన రుణాలలో భాగముగా లఘుపతి ధీధీ ననుసరించి వ్యక్తిగత రుణాలకు ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. సిబిల్ స్కోర్ చెక్ చేసుకొని ఏదైనా అవుత్సాహిక ఉత్పత్తి, పారిశ్రామిక, సేవా, వ్యాపార కార్యక్రమాలు నిర్వహించుకోను వారు ముద్రా, నారీ శక్తి, పిఎంఈజీపి, ఆహార ఉత్పత్తుల కోసం పిఎంఎఫ్ఎం రుణాలు పొందటానికి అవకాశం కల్పించారన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు యు.నాగలక్ష్మి,ఎ.శివలీలఎపిఎం శ్రీనివాసులు రెడ్డి, సిసిలు సిహెచ్ రాఘవులు, కే.శివ కోటేస్వరావు, ఆర్.శివ ప్రభ అకౌంటెంట్ లక్ష్మి గ్రామ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు పోరు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలో బుధవారం జరుగనున్న వైఎస్ ఆర్సిపీ ఫీజు పోరు కార్యక్రమం పోస్టర్‌ను మండలంలోని రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైకాపాలోని వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : యానాదులకు ప్రత్యేక కార్పొ రేషన్ ఏర్పాటు చేయాలి ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుడమల రామ చంద్రయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ యానాదుల (గిరిజన) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యానాదుల అవగాహన సదస్సు నూతన కార్యవర్గం మంగళవారం కోన ప్రభాకర్‌రావు కళా క్షేత్రంలో నిర్వహించారు. సభాధ్యక్షులు కుడమల రామచంద్రయ్య మాట్లాడుతూ యానా దులు రాష్ట్రంలో సుమారు 12 లక్షల పైచిలుకు ఉన్నారని, రెక్క ఆడితే కానీ డొక్కాడని కడు భయంకరమైన బీదస్థితి లో జీవనం సాగిస్తున్నారని,రాష్ట్ర కేంద్రం ప్రభుత్వాలు యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి జీవన విధానాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని, అదేవిధంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగ స్వామ్యులను చేయాలని కోరారు. ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ యానాదులు, ఎస్సి, ఎస్టి స్థితిని బట్టి పిటిషన్లు వస్తే మీకు కౌన్సిలింగ్ ఇచ్చి ఎఫ్ఐఆర్ దాకా పోకుండా పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇక ముందు కూడా పద్ధతే కొనసాగిస్తామని తెలిపారు. యానా దులు బీద స్థితిలో ఉన్నారని తల్లితండ్రులు,పిల్లలను బాగా చదివించి వాళ్ల జీవితాలను వెలుగుతో నింపాలని కోరారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.బాపట్ల జిల్లా నుండి యానాదులు పాల్గొని సభను జయప్రదం చేశారు.బాపట్ల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బాపట్ల శివకృష్ణ,ప్రధాన కార్యదర్శి జంపని అనిల్ కుమార్, సభ్యులు పొట్లూరు సాయి, కొమరగిరి సంగీతరావు,రాజగిరి శ్రీనివాస్, నాగేంద్రమ్మ, రావూరి పద్మ (వేమూరు) పొట్లూరు గురవయ్య, బాపట్ల కోటయ్య, కొమరగిరి వంశీ, చందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధి కారి బొజ్జ రాకేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చేవూరి తులసీరామ్, రమేష్, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిని కలిసిన చల్లా రామయ్య

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల నియోజకవర్గ అధ్యక్షురాలుగా మల్లెల మౌనికను నియ మించినందుకు మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతిని బాపట్ల దివ్యాంగుల నాయకులతో ఆయన నివాసంలో కలిసిన బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య ధన్యవాదాలు తెలియ జేశారు. అనంతరం చల్లా రామయ్య విలేకరులతో మాట్లాడుతూ మాజీ సీఎం జగనన్న పేద ప్రజలకు సంక్షేమ పథకాలు దివ్యాంగులకు అవ్వా తాతలకు పింఛన్లు వాలంటరీలు ద్వారా అందజేసిన పాలన గురించి, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల జిల్లాను సాధించారన్నారు. గుంజి ఏడు కొండలు, జిలకర్ర పూర్ణచంద్రరావు, కావూరి ఎస్తేరు, షేక్ జానీ,కనపర్తి మణెమ్మ, మద్దు నాగేంద్రమ్మ, రేకులగడ్డ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు రిజిస్ట్రేషన్ ఉంటేనే పథకాలు

విశాలాంధ్ర - అద్దంకి : రైతు రిజిస్ట్రేషన్ ఉంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కే.ధనరాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని విప్పర్లవారి పాలెం, వెంకటాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఏడీఏ మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ భూములకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాలు,ఆధార్ కార్డు,ఆధార్కు లింక్ అయిన సెల్ నెంబర్‌ను తీసుకొని సమీప రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్రత్యేక ఐడి నంబర్ పొందాలన్నారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణ పాల్గొన్నారు.

ఇంటి పన్ను బకాయిలు త్వరగా వసూలు చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రతి గ్రామంలో ఇంటి పన్నులను త్వరగా వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన యద్దనపూడిలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులతో ఇంటి పన్నుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కువ మొత్తంలో ఇంటి పన్నులు బకాయిలు ఉన్నాయని త్వరగా వసూలు చేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం యద్దనపూడి గ్రామంలో పంచాయతీలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్‌ను పరిశీలించారు. షెడ్డును పూర్తిస్థాయిలో రిపేర్లు చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ఇంచార్జి ఎంపీడీవో పిటివి కృష్ణ, గ్రామ సర్పంచ్ వల్లేరు రేణుక, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పఠాన్ రాజేష్‌ను సత్కరించిన చీరాల ఎంజిపి మార్కెట్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ సిఫార్సు మేరకు గుంటూరు డివిజన్ రైల్వే యూజర్స్ సలహా సంప్రదింపుల కమిటీ సభ్యునిగా టీడీపీనేత పఠాన్ మహబూబ్ ఖాన్ అలియాస్ రాజేష్ నియమించిన సందర్భంగా చీరాల ఎంజీసీ మార్కెట్లో ఆయనకు టీడీపీ కూటమి నేతలు, వ్యాపారులు చిరు సన్మానం చేశారు.తనకు పదవి ఇచ్చిన ఎంపీ కృష్ణ ప్రసాద్, సహకరించిన చీరాల ఎమ్మెల్యే కొండయ్యకు పఠాన్ రాజేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వ్యవసాయ యాంత్రీకరణపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వ్యవసాయ యాంత్రీకరణపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి అన్నారు. మండలంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం చీరాల నగర్,కొత్తపాలెం గ్రామాలలో నిర్వహించారు. రైతులకు వ్యక్తిగతంగా వ్యవసాయ పనిముట్లు అయిన ట్రాక్టర్ డ్రోన్ పనిముట్లు,రోటో వేటర్,తైవాన్ స్ప్రేయర్,బ్యాటరీ స్ప్రేయర్,బ్రష్ కట్టర్ పవర్ వీడర్,పవర్ టిల్లర్ తదితర పరికరాలను 50శాతం రాయితీపై చిన్న సన్న కారు రైతులకు,ఎస్సీ ఎస్టీ రైతులకు, జనరల్ కేటగిరి రైతులకు పంపిణీ చేసేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.వీటిని పొందే మార్గదర్శకాలు వివరించారు.¬ వ్యవసాయ సహాయకులు లావణ్య,షీబా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సింగరకొండ తిరునాళ్లను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : ఈనెల 14న జరగనున్న సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి 70వ వార్షిక తిరుణాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు అన్నారు.మంగళవారం సింగరకొండలో తిరుణాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆర్డీవో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ తిరునాళ్లకు పలు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్యం,తాగునీటి వసతి,విద్యుత్ సౌకర్యం,మెడికల్ క్యాంపులు,స్వామివారి దర్శనానికి వచ్చు భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు తదితర ఏర్పాట్ల గురించి ఆయా శాఖల అధికారులతో ఆర్డీవో చర్చించి తగు సూచనలు చేశారు.ముఖ్యంగా విద్యుత్ ప్రభల వద్ద అశ్లీల నృత్యాలు,బాణాసంచా కాల్చడం నిషేధించినట్లు తెలిపారు.అధికారులంతా సమన్వయంతో పనిచేసి తిరుణాళ్లను ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేయాలని ఆర్డీవో అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీచరణ్,విద్యుత్ శాఖ ఈ నల్లూరి మస్తాన్రావు,ఎంపీడీవో సింగయ్య,ఆలయ ఈవో తిమ్మనాయుడు,వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా : కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ తమీమ్ అన్సారియా హామీ ఇచ్చారు. ఏపి యన్ జి జి ఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు -2025 ఘనంగా నిర్వహించడానికి తోడ్పాటు అందించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ని ఎపి యన్ జి జి ఓ అసోసియేషన్ మహిళా విభాగం ప్రకాశం జిల్లా చైర్మెన్ కుంచాల కోటేశ్వరమ్మ మరియు కన్వీనర్ సి హెచ్ శిరీష, రాష్ట్ర కన్వీనర్ పి. మాధవి ల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ మహిళా విభాగం నాయకులకు వేడుకలు ఘనంగా నిర్వహించి నందుకు జిల్లా యన్ జి జి ఓ సంఘ నాయకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగులకు సంబంధించి న మరుగుదొడ్ల పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళగా జిల్లా కలెక్టర్ వెంటనే తగు చర్యలు తీసుకొంటామని మహిళా ఉద్యోగ నేతలకు హామీ ఇచ్చారు. జిల్లా మహిళా విభాగం నాయకులు అంజనాదేవి, రత్న రాణి, నారాయణమ్మ, షమీమ్, మల్లిక, కిరణ్మయి, సంతోష కుమారి, సుగుణ శోభారాణి, గాలెమ్మ, సునీల కుమారి, స్వర్ణలత, జయమ్మ, తులసి, కవిత,అలేఖ్య, మస్తాన్ బి, జ్యోతి శ్రీ, మహేశ్వరి, యశోద, పాపమ్మ, దేవమ్మ, హరిత, చైతన్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఏపీ యన్ జి జి ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, జే. ప్రసాద్, కరిముల్లా, రవి తేజ, నాగార్జున రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

కందుల కేంద్రాన్ని త్వరలో ప్రారంభిస్తాం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈ పంట సామాజిక తనిఖీ ముసాయిదాను ప్రచురించడం జరిగిందని వ్యవసాయ సంచాలకులు ఈవి రమణ తెలిపారు. మండలంలోని మొగుళ్లూరు నాగిరెడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్ర మం నిర్వహించారు. ఈ పంట సామా జిక తనిఖీ ముసాయిదాను సేవా కేంద్రాల యందు ప్రచురించడం జరిగిందని చేర్పులు మార్పులు ఉన్నట్లయితే రైతులు రబి సీజన్లో ఈ పంట పండించి పేరు నమోదు కానట్లయితే సర్వేనెంబర్, ఖాతా, విస్తీర్ణం ఎటువంటి మార్పులు ఉన్న చేసుకోవాలని తెలిపారు. కందుల కేంద్రాన్ని వెలిగండ్లలో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు తము పండించిన కంది పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవచ్చని తెలిపారు. ఎన్‌ఏఎఫ్ఈడి, ఎంఆర్‌ఎఫ్‌ఎఫ్ఈడి ద్వారా క్వింటా రూ.7550లుగా నిర్ణయించారని తేమశాతం12% కంటే ఎక్కువ ఉండరాదని సూచించారు. వ్యవసాయ అధికారి రంగాకృష్ణ, వి ఏ ఏ ఈశ్వర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు పల్నాటి గోపాల్ రెడ్డి, బైసాని సుబ్రహ్మణ్యం, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి అభివృద్ధికి సహకరించాలి

– సీఎం చంద్రబాబుకు వినతి

విశాలాంధ్ర - కనిగిరి : నియోజక వర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నియోజక వర్గ సమస్యలను వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ఫ్లోరోసిస్, విద్యార్థులకు హాస్టల్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, డయాలసిస్ సెంటర్ ఆధునీకరణకు చర్యలు, అలాగే యంజెబి బిసి వెల్ఫేర్ హాస్టల్‌కు శాశ్వత భవన నిర్మాణం చేపట్టేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి ఈ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల కేటాయింపునకు అంగీకారం తెలిపినట్లు తెలియజేశారు.

గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కమిటీ హాల్‌లో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశం మంగళవారం నిరహించారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మెన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బెల్లం వ్యాపారస్తులతో సమావేశం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సారాయి నిర్మూలనకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోద యం 2.0 కార్యక్రమంలో భాగంగా మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, ఎం వెంకటరెడ్డి, దోర్నాల తహసీల్దార్ శాంతి, దోర్నాల మరియు దోర్నాల ఎస్సై వి మహేష్ లతో కలిసి మంగళవారం దోర్నాల గ్రామంలో హోల్ సేల్, రిటైల్ బెల్లం వ్యాపారస్తు లతో మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో హోల్ సేల్ బెల్లం వ్యాపా రస్తులు ప్రతి 15 రోజులకు ఒకసారి తమ వ్యాపారా నికి సంబంధించి న క్రయ విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌కి కచ్చితంగా ఇవ్వాలని,ఏపీ ప్రభుత్వ లక్ష్యమైన నాటు సారాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నాటు సారా నిర్మూలన కొరకు ర్యాలీ నిర్వహించారు.

యల్లమంద భౌతికయానికి ఘన నివాళి

విశాలాంధ్ర-కనిగిరి : పట్టణం లోని ప్రగతి విద్యానిలయం గౌరవ సలహాదారు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉప్పలపాటి యల్లమంద మంగళ వారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఎల్లమంద భౌతికకాయాన్ని సందర్శి ంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యలను పరామర్శించారు. కనిగిరి, చీమకుర్తి ప్రాంతాల్లో ఉపాధ్యా యునిగా యల్లమంద విశేష సేవలు అందించారన్నారు. కొప్పోలు ప్రభాకర్ స్థాపించిన ప్రగతి విద్యా నిలయంలో 20 ఏళ్లపాటు గౌరవ సలహాదారుగా విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసిన యల్లమంద మృతి విచారకరమ న్నారు.ప్రభుత్వ వైద్యులు డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ వెంకట సుబ్బయ్య, ఎమ్మెస్సార్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని యలమంద భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

గుర్తు తెలియని శవం లభ్యం

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధి లోని పెద్ద కనుమల్ల గ్రామ సమీపం లోని జామల తోటలో గుర్తుతెలియని శవాన్ని మంగళవారం పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం ఉదయం స్థానికులు తెలిపిన సమా చారం మేరకు గుర్తుతెలి యని శవం సుమారు 50-55 సంవత్సరాలు వయ సు ఉన్న మగ వ్యక్తి గుళికలు మద్యంలో కలుపుకొని తాగి చనిపోయి ఉన్నాడని పోలీసులు ప్రాథమిక ంగా దర్యాప్తులో తెలిసింది. చనిపోయిన వ్యక్తి గురించి పూర్తి వివరాలు తెలిసిన యెడల సింగరాయకొండ ఎస్సైకి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

కొండేపి ఆర్టీసీ బస్టాండ్ తనిఖీ

విశాలాంధ్ర-కొండపి : కొండపి ఆర్టీసీ బస్టాండ్ ని మంగళవారం ఒంగోలు ఆర్టీసీ డి పి టి ఓ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఆవరణలో పరిశుభ్రత గురించి పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆర్టీసీ ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా బస్సులు తిరిగే సమయాలు ప్రయాణికుల రద్దీ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆర్టిసి ఆవరణలో ఉన్న ప్రయాణికుల వసతులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కొండపి బస్టాండ్ ను ప్రయాణికులకు అవసరమైన వసతులతో తీర్చి దిద్దుతామని తెలిపారు.

షటిల్ క్రీడాకారులకు సత్కారం

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఇండోర్ షటిల్ కోర్టులో జాతీయస్థాయి షటిల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మంగళవారం ఘనంగా సన్మానించారు. డాక్టర్లు రామకృష్ణ, బాబురావు,రమేష్‌లు మాట్లాడుతూ చీరాల ప్రాంతంలో క్రీడాకారులకు కొదువలేదన్నారు. జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారని ప్రశంసించారు. 40 సంవత్సరాలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్న నాగేశ్వరరావు ఆదర్శ మన్నారు. ఈ నెలలో గోవాలో జరగనున్న జాతీయస్థాయి టోర్నమెంటుకు ఎంపికైన సీనియర్ క్రీడాకారుడు తుపాకుల నాగేశ్వరరావు, సుహాసిని, అంకాలు, సుమన్, కిరణ్మయిలను ఘనంగా సన్మానించారు. సుహాసినికి ఒకటవ షటిల్ కోర్టు రూ.5వేలు సహాయాన్ని అందించారు. క్రీడాకారులు శ్రీనివాస్ మూర్తి,బట్ట మోహన్ రావు, కేదార్నాథ్, సత్యనారాయణ, రాయుడు, దాసు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని గ్రామాల్లో ఇంటి పన్ను వసూలు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి కేవీఎల్ ప్రభాకర్‌రావు ఆదేశించారు.మంగళవారం స్థానిక వెలుగు సమావేశం హాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఇంటి పన్ను వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ఇంటి పన్ను నూరు శాతం వసూలు చేయాలని గ్రామ కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్,ఇఓపిఆర్డి కే.సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర - చీరాల : పాఠశాలకు అధిక రోజులు హాజరైన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను అందిస్తున్నట్లు చీరాల కస్తూరిబా గాంధీ మున్సిపల్ గరల్స్ హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు వంక ప్రభాకరరావు అన్నారు. మంగళ వారం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులలో గత మూడు నెలల నుంచి అధిక హాజరు ఉన్న జ్యోతిశ్రీ,గీతాదేవి,ఎస్తేరు,విష్ణుప్రియ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. రెగ్యులర్‌గా పాఠశాలకు రావడం వలన బోధనా నైపుణ్యాలు,క్రమశిక్షణ, సమయపాలన వంటివి విద్యార్థులకు అలవాటు అవుతాయన్నారు.

గరుడ ప్రసాద వితరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వేదవల్లి కనకవల్లి సమేత వీర రాఘవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూలవిరాట్‌కి 108 కలశాలతో అభిషేకం చేశారు. సంతానం లేని వారికి గరుడ ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో గరుడ ప్రసాదం తీసుకునేవారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, అర్చక స్వామి సంపత్ కుమార్ వాసుదేవ ఆచార్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బయోగ్యాస్ భూములు పరిశీలన

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద ఇర్ల పాడు గ్రామంలో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సేకరించిన భూములను కనిగిరి ఆర్డీవో కేశవ వర్ధన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు సర్వే నంబర్ 652 లో 475.57 ఎకరాల భూమిని పరిశీలించి ఆక్రమణలు ఏమైనా ఉన్నాయా కొండలు గుట్టలు ఎత్తు పల్లాలు ఏమైనా ఉన్నాయా అని ఆరాతీశారు. అనంతరం అధికారులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఆర్డిఓ వెంట డిప్యూటీ తహసిల్దార్ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

డ్రోన్ ద్వారా పేకాట ఆడుతున్న స్థావరం గుర్తింపు

- చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న 10 మంది అరెస్ట్
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించం
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యడ్లపల్లి గ్రామంలోని మారుమూల ప్రదేశంలో పేకాట ఆడుతు న్నారన్న సమాచారంతో చుండూరు ఎస్సై రహిమాన్ వారి సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకున్నారు. మారుమూల ప్రాంతం అవడంతో పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని గుర్తించడం కష్టతరంగా మారడంతో ఆ ప్రాంతంలో డ్రోన్ ను ఎగురవేసి దట్టమైన చెట్ల మధ్య పేకాట ఆడుతున్న వారిని గుర్తించి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు నిర్మానుష్య ప్రదేశాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తు న్నామని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు.

స్వర్ణాంధ్ర దిశగా అభివృద్ధి చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని గ్రామాలలో చేపట్టి పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని డీఎల్పీఓ కేజీ వి.శ్రీనివాసన్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యా లయ సమావేశం మందిరంలో మండలంలోని పంచా యతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ విషయంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అవసరమైన బ్లీచింగ్, సున్నం, చల్లిస్తూ ఎప్పటికప్పుడు గ్రామాల్లో మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. వేసవి దృష్ట్యా గ్రామా లలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట చేతి పంపులు, చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా మంచినీరు సరఫరా చేయాలని కోరారు. గ్రామ పంచాయతీల వారీగా టాక్సు బకాయిలు లేకుండా కార్యదర్శులు తగు శ్రద్ధ తీసుకుని పంచాయతీ పనులు సకాలంలో వసూలు అయ్యే విధంగా చూడాలన్నారు. స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యానికి చేరు వగా మండలాన్ని ప్రగతి పథంలో ఉంచే విధంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాల న్నారు. డీఎల్పీ ఓగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటి సారి రేపల్లె మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన శ్రీనివా సన్ పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సత్కరిం చారు. ఈవో అండ్ పిడి వివి డిడి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదవారికి అండగా జెసిఎన్ఎమ్ఎమ్ సర్వీస్ సొసైటీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆపదలో పేదవారికి ఎప్పుడు అండగా జెసిఎన్ఎమ్ఎమ్ సర్వీస్ సొసైటీ అండగా ఉంటుందని సర్వీస్ సొసైటీ అధ్యక్షులు కన్నెగంటి జాన్ వెస్లీ పేర్కొన్నారు. జెసిఎన్ఎమ్ఎమ్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలో భాగంగా పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. చెరువు జమ్ములపాలెం, బాపట్ల పట్టణంలో డంపింగ్ యార్డ్,రాజీవ్ గృహ కల్పన సెంటర్ రైల్వే స్టేషన్, ప్రాంతంలో జెసిఎన్ఎమ్ఎమ్ సొసైటీ యూత్ సహకారం తో మంగళవారం పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.గత కొన్ని సంవత్సరములు నుంచి ఈ కార్యక్రమాలు సాగిస్తున్నామని తెలిపారు.మంగళవారం సొసైటి సభ్యులతో కలసి ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చు కోవాల న్నారు. యేపూరి జోసెఫ్, గోవతోటి జైపాల్, దాసరి యేసు బాబు, కే.సుజాత, కట్ట శ్యామల, సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల ఏర్పాటు కల నెరవేరేనా..?

- దశాబ్దాలుగా నెరవేరని కోరిక
- ఉప్పుగుంటూరు వాసుల ఎదురు చూపులు
- ప్రాంతీయ వైద్యశాల కోసం పాకులాట
- చెవికెక్కించుకోని పాలకులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :మూడు దశాబ్దాల క్రితం నాటి మాట. 'మండలంలోని ఉప్పు గుం టూరు పెద్ద గ్రామం. అయితే గ్రామంలో ప్రాథమిక వైద్యశాల లేదు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ఇబ్బందిగా ఉంది. ఇక్కడ వైద్యశాల ఏర్పాటు చేస్తే పేదలకు కనీసం మందు బిల్లలలైనా అందుతాయి. ఆది నాటి ఓ ప్రజాప్రతినిధి ఆశయం.

దశాబ్దంన్నర క్రితం సంగతి : ప్రభుత్వం మొబైల్ వైద్యశాలలను రద్దు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా ఏర్పాటు చేస్తోంది. జిల్లాలోని రెండు యూనిట్లలో ఒకటి ఒంగోలు మండలం కరవదిలో మరొకటి ఉప్పుగుండూరు గ్రామంలో ఏర్పాటు చేస్తాం. నాటి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెప్పారు. అయితే ఏమైందో తెలియదు. కరవదిలో వైద్యశాల ఏర్పాటు చేశారు. ఇక్కడ అడిగేవారు లేకపోవడంతో అది వెనక్కు వెళ్లిపోయింది.

గత వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు వంద పడకలతో ప్రాతీయ వైద్య శాలను ఏర్పాటు చేస్తాం అని దంకా బజాయించి చెప్పారు. తానే స్వయంగా ముఖ్యమంత్రిని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీని కలిసి ప్రతిపాదనలు ఇచ్చాను అని వారు అంగీకరించారు అని చెప్పారు. ఇక వైద్యశాల వచ్చినట్లే అని ఊరూర ప్రచారం చేశారు అయితే ఒరగబెట్టింది ఏమీ లేదు. నేడు కూటమి నాయకులు మాట. 'మంత్రిగారు మా ఊర్లో ప్రాథమిక వైద్యశాల లేదు. ఇక్కడ కనీసం 50 పడకలతో ప్రాంతీయ వైద్యశా లను ఏర్పాటు చేయండి పేదలకు ప్రాథమిక వైద్యం అందుతుంది. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను కలిసిన టీడీపీ నాయకుల వినతి. గ్రామంలో ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు వెళుతున్న ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో నేటికీ ఉప్పుగుండూరు వాసులకు తీరని కలగానే ఉంది. మండలంలోని ఉప్పుగుండూరు ప్రధాన వాణిజ్య కేంద్రం. గ్రామ లో 15 వేల మంది పైచిలుకు జనాభా ఉండగా, చుట్టుపక్కల గ్రామాల నుంచి ఇక్కడ ఉండేవారు మరో ఐదువేల మంది ఉంటారు. దీంతోపాటు గ్రామం చుట్టూ ఒమ్మెవరం, మట్టిగుంట, మాచ వరం, రాపర్ల, ఈదుమూడి, తదితర గ్రామాలు న్నాయి. ఆయా గ్రామాలకు ఉప్పుగుండూరే కేంద్రం దీంతో ఆయా గ్రామాల జనాభాను కలుపుకున్నా, మరో పదివేల మంది జనాభా ఉంటారు. ఇంత మందికి కేంద్రంగా ఉన్న ఉప్పుగుండూరులో కనీసం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కూడా లేదు. దీంతో ఇక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా ప్రైవేటు వైద్యుల పై ఆధార పడా ల్సిన పరిస్థితి ఉంది. ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమైన ఏర్పాటు చేయాలని ఏళ్ల తరబడి నేతలు కోరుతున్నా, కనీసం పట్టించుకున్న వారు లేకుండా పోయారు. సాంకేతిక కారణాలు లేకపోలేదు. దీంతో వారి పరిపతితోనే వారి స్వగ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటయ్యాయి. దీంతో ఈ మండల లో పరిధికి మించి వైద్యశాలలు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డుల్లో ఉండడంతో ఉప్పుగుండూరుకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రాలేదు.

అత్యవసర సేవలు అందుబాటులోకి వస్తాయి.

ఈ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగినా, ఎవరికైనా హార్ట్ స్ట్రోక్ వచ్చినా, ఒంగోలు రిమ్స్ కు పరిగెత్తాల్సిన పరిస్థితి ఉంది. అత్యవసర సమయంలో అంబులెన్స్ కోసం ఎదురు చూసి, అది వచ్చి ఒంగోలు వెళ్లే లోపు ప్రాణాలు పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. హార్ట్ స్ట్రోక్స్ వస్తే, సంజీవనిగా గుర్తింపు పొందిన టెన్సిటీవల్స్ ఇంక్షన్ను ప్రభుత్వం ప్రాంతీయ వైద్యశాలలో అందుబాటులోకి తెచ్చింది. తద్వారా అనేక మంది ప్రాణాలు నిలుపుకున్నారు. ఉప్పుగుండూరు ప్రాంతీయ వైద్యశాల ఏర్పాటు చేసి ఈ అత్యవసర ఇంక్షన్ను అందుబాటులో ఉంచితే అనేక మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఈ ఇంజక్షన్ ఒంగోలులో మినహా ఇక్కడి ప్రైవేటు వైద్యశాలలో కూడా అందుబాటులో లేదు. ఇప్పటికైన ఉప్పుగుండూరుతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా కలసి ప్రాంతీయ వైద్యశాల కోసం పోరాడాల్సిన అవసరం ఉంది.

పంట నమోదు వివరాలు తెలుసుకోవాలి

విశాలాంధ్ర - పర్చూరు : రైతులు సాగు చేసిన పంట వివరాలను తెలుసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తిమ్మరాజుపాలెం, చిన్న నందిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులు సాగు చేసిన పంట నమోదు వివరాలను గ్రామ సభ నిర్వహించి,ఆ గ్రామంలో పంట నమోదు వివరాలను చదివి వినిపించి పంట నమోదు వివరాలను సామాజిక తనికి కొరకు రైతు సేవ కేంద్రాలు,గ్రామ సచివాలయంలో అందు బాటులో ఉంచడం జరిగిందన్నారు.తెదేవిధంగా ఆహార పోషకాహార భద్రత పథకం ద్వారా పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటగా శనగ పంట వేసిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాలు క్రింద రైతులకు 50శాతం రాయితీపై ట్రైకోడెర్మ విరిడి, కలుపు మందులు, పురుగు మందులు వినియోగానికి సంబంధించి ప్రోత్సాహకాలను ఒక్కొక్క గ్రామానికి 50 ఎకరాలకు పరిమితి చేస్తూ రైతు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది గిరిధర్,ఝాన్సీ,పంచాయతీ సెక్రటరీ అనిల్ కుమార్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

చట్టాలు, నేరాలపై అవగాహన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యార్థి దశ నుండే చట్టాలు నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్సై టి.అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం గూడవల్లి టిఆర్ఆర్ ఐటిఐ కళాశా లలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రోజు ఎన్నో నేరాలు ఘోరాలు ప్రసారమాధ్యమాల ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు.ఏ నేరానికి ఎలాంటి శిక్షలు ఉన్నాయో తెలుసుకోవటం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు సంబం ధిత ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. లేని యెడల భారీ జరిమానలు విధించ బడతాయన్నారు. అంతేకాకుండా హెల్మెట్ వల్ల ఉపయో గం, రోడ్డు ప్రమా దాలు, సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్, చెడు అలవాట్లు,డ్రగ్ వంటి ప్రమాదకరమైన విషయాల జోలికి వెళ్లకుండా ఉండటం మంచిదన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారం వంటి భవిష్యత్తును చెడ కొట్టుకోవద్దని ఆయన హితవు పలికారు. ఈ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు బాపట్ల జిల్లాలో దిగువ పేర్కొన్న ప్రదేశాలల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న వ్యక్తులు అర్హులు

పనిచేయవలసిన ప్రదేశాలు : బాపట్ల మున్సిపాలిటీ, బాపట్ల జిల్లా క్రైమ్, బాపట్ల కలెక్టరేట్, బాపట్ల రూరల్, చీరాల మున్సిపాలిటీ,చీరాల టౌన్, అద్దంకి మున్సిపాలిటీ, అద్దంకి టౌన్, అద్దంకి రూరల్, పర్చూరు రూరల్, పర్చూరు టౌన్, రేపల్లె మున్సిపాలిటీ, రేపల్లె టౌన్, రేపల్లె రూరల్, వేమూరు టౌన్, వేమూరు రూరల్, అమర్తులూరు, భట్టిప్రోలు, నగరం, చుండూరు, చిన్నగంజాం, జె.పంగులూరు, సంతమాగులూరు, కారంచేడు.

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9618198627

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం, సిబిజెడ్ చర్చి వెనుక, శృంగారపురం, బాపట్ల